# Legal Literacy Camp Conducted at Dravidian University

**తేది:10.03.2020**

ద్రావిడ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డా.ఎస్.చిన్నరెడ్డయ్య ఆధ్వర్యంలో మంగళవారం కుప్పం సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్‌చే విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కంప్యూటర్ విభాగంలో విద్యార్థినీ విద్యార్థులకు చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుప్పం సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ మాట్లాడుతూ.... విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులందూ చట్టాలపై అవగాహన కలిగి వుండాలని సూచించారు. లైసెన్సులు లేకుండా వాహనాలను నడపడం, ట్రాఫిక్ రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఘర్షణలు పడకూడదని, చట్టాలను అతిక్రమిస్తే ఎంతటి వారినైనా శిక్షింపబడతారని సూచించారు. విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు ప్రశాంత వాతావరణం ఉండేలా విద్యను అభ్యసించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా వర్సిటీ అధికారులకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. చట్టాల్నింటిపైన అవగాహన కలిగివుండాలంటే కొన్నేళ్ళు పడుతుందని, అయితే విద్యార్థులకు అవసరమైన చట్టాలపై అవగాహన కలిగి వుండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు చెడ్డపేరు తెచ్చేవిధంగా, వారికి మచ్చతెచ్చే పనులను చేయకూడదన్నారు. న్యాయాలు, చట్టాలపై విద్యార్థులు అవగాహన కల్పించుకుని తమ గ్రామాల్లో సైతం తెలియజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వర్సిటీ ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య జె.వి.సత్యవాణి, కంప్యూటర్ విభాగం డా.కిరణ్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.వి.గోపాల్, డా.కేశవమూర్తి, డా.శ్రీప్రియ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




న్యాయ విజ్ఞాన సదస్సు
LEGAL LITERACY CAMP


న్యాయ విజ్ఞాన సదస్సు
DRAVIDIAN UNIVERSITY

